ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎన్ఆర్ఐ జాగృతి నాయకులు

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎన్ఆర్ఐ జాగృతి నాయకులు

జగిత్యాల రూరల్, జనవరి 17 : నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో తన నివాసంలో శుక్రవారం ఎన్ఆర్ఐ జాగృతి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఆర్ఐ జాగృతి నాయకులు మహమ్మద్ సైఫొద్దీన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసీఫ్, జగిత్యాల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు జహంగీర్, యూత్ నాయకులు సోహెల్ పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

పెగడపల్లి, జనవరి 17: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని మండల ఉప సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి నాగుల రాజశేఖర్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకనటలో ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ చొరవ తీసుకుని అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరయ్యేలా కృషి చేయాలని రాజశేఖర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

జూనియర్ అసిస్టెంట్‌కు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు

మెట్‌పల్లి, జనవరి 17 : ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌గా జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న బాలసింగ్‌ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మార్టిగేజ్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం రూ. 5 వేలు లంచం తీసుకుంటూ మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ అసిఫొద్దీన్ ఈ నెల15న ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అసిఫొద్దీన్ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఏసీబీ నుంచి తమకు నివేదిక వచ్చిన వెంటనే ఒకటి, రెండ్రోజుల్లో సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని, జిల్లా రిజిస్ట్రార్ పేర్కొన్నారు. కాగా, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్‌కు సబ్‌రిజిస్ట్రార్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం సరికాదని, పూర్తి స్థాయి అధికారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT : KORATLA
I.A.No. () of 2024
O.S.No. (61) of 2022
Between:
Bukkabadri Vasuda D/o.Venkanna
...Plaintiff
AND
1) Bukkabadri Archana D/o. Sathyanarayana@ Alladi Archana W/o.Ravindar
...Defendants.
To,
1) Bukkabadri Sadhana, D/o. Sathyanarayana, @ Sadula Sadhana, W/o. prabhakar, Age: 38 years, Occupation: House hold, R/o. KSR Housing Colony Ameenpur, Lingampally, Hyderabad (D3)
2) Bukkabadri Laxmi, D/o. Venkanna, @ Sadula Laxmi, W/o. Vijaykumar Age: 69 years, Occupation: Business, R/o. Sri Santhoshimatha Kunkuma & General Stores, near gendagadde, Peddapally District (D6)
3) Bukkabadri Kiran, S/o. Venkanna, Age: 45 years, Occupation: Business, R/o. H.No. 24- 71, swayamkrushi nagar, opposite Mudugullu Jn., Kommadi Jn. Madhurawada, Near Current Office, Vishakhapatnam and District (D10)
WHEAR AS the plaintiff has instituted a suit against you for partition and separate possession, you are here to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer the claim all such question on the day 18-02-2025 at 10-30 am in the fore noon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend the really in support of your defence.
//By Order of the Court//
Sd/- **M.VENKATA RAMANA MURTHY**
Advocate and Notary, Koratla

నమస్తే తెలంగాణ CLASSIFIED
VEHICLE FOR SALE
★**Maruthi Caiz** Diesel, Model: 2016, Veh No: TS08 ET3151, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000
PLOT FOR SALE

★**Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

క్రీడలు నూతనోత్సాహాన్ని ఇస్తాయి

- పోలీస్ స్పోర్ట్స్‌మీట్ ముగింపులో జిల్లా జడ్జి నీలిమ
- క్రీడా స్ఫూర్తిని జీవితంలో విధుల్లో కొనసాగించాలి
- ఎస్పీ అశోక్ కుమార్

విజేత జట్లకు ట్రోఫీ అందజేస్తున్న జిల్లా జడ్జి, ఎస్పీలు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 17 : నిత్యం విధుల్లో ఉంటూ ఒత్తిడిలో ఉండే పోలీసులకు క్రీడలు నూతనోత్సాన్ని అందించి, ఉత్సాహంతో విధులు నిర్వహించేలా చేస్తాయని జిల్లా జడ్జి నీలిమ సూచించారు. జగిత్యాల పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న పోలీస్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు క్రీడాకారులు జిల్లా జడ్జికి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం పలు క్రీడా పోటీలను తిలకించిన జిల్లా జడ్జి విజేతలకు ట్రోఫీ, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆరోగ్యమే ఒక సంపద అని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఆడడం ద్వారానే వస్తుందన్నారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ చేసే పనిలో కమిట్‌మెంట్ ఉంటే తప్పకుండా విజయం వరిస్తుందన్నారు. స్పోర్ట్స్ మీట్ ఓవరాల్ ఛాంపియన్‌గా జగిత్యాల ఏఆర్ జట్టు, టగ్ ఆఫ్ వార్‌లో ఏఆర్ జట్టు మొదటి స్థానం, జగిత్యాల సబ్ డివిజన్ రెండో స్థానం, వాలీబాల్‌లో ఏర్ జట్టు, జగిత్యాల సబ్ వివిజన్ జట్లు మొదటి, ద్వితీయ స్థానం, క్రికెట్‌లో ఏఆర్ జట్టు విజేతగా, మెట్‌పెల్లి సబ్ డివిజన్ జట్టు రన్నరప్‌గా నిలిచాయి. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములు, రంగారెడ్డి, ఏవో శశికల, ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీఖాన్, శ్రీనివాస్, రఫీఖాన్, సీఐలు రాంనర్సింహారెడ్డి, వేణుగోపాల్, రవి, కృష్ణారెడ్డి, సురేశ్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, రామకృష్ణ, వేణు, ఎస్సైలు, డీపీవో సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రేషన్ కార్డుల సర్వే

ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లి: మాట్లాడుతున్న శ్రీనివాస్

మెట్‌పల్లి, జనవరి 17 : అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు పక్బందీగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల పరిశీలన, వివరాల నమోదుపై సిబ్బంది పలు సూచనలు చేశారు. ఆర్డీవోతో పాటు తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు సర్వే పర్యవేక్షణ

ధర్మపురి, జనవరి 17 : ధర్మపురి పట్టణంలోని పలువార్డుల్లో అధికారులు శుక్రవారం రేషన్ కార్డు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆర్ఎస్ చిత్రు వివిధ వార్డులో రేషన్‌కార్డు సర్వే విధానాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రేషన్‌కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మేనేజర్ గంగాదర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ ఉన్నారు.

కథలాపూర్, జనవరి 17 : కథలాపూర్ తాండ్ర్యాల, గంభీర్‌పూర్, భూషణరావు పేట గ్రామాల్లో రేషన్‌కార్డుల దరఖాస్తుల సర్వే, రైతు భరోసా సర్వేను శుక్రవారం ఎంపీడీవో శంకర్ పరిశీలించారు. బాబితాలో పేర్లున్న ప్రతీ ఇంటికెళ్లి వివరాలు సేకరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. పంచాయతీ కార్య దర్శులు లక్ష్మణ్, రవీందర్, ఎండీ గఫూర్ ఉన్నారు.

ఘనంగా ప్రయాణికుల మర్యాద దినోత్సవం

మెట్‌పల్లి, జనవరి 17 : మెట్‌పల్లి పట్టణంలోని కొత్తబస్టాండ్‌లో శుక్రవారం సాయంత్రం ప్రయాణికుల మర్యాద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రయాణికులకు పూలు, స్వీట్లను ఆర్టీసీ డీపో మేనేజర్ దేవరాజు పంపిణీ చేశారు. ఆర్టీసీని ఆదరిస్తున్న ప్రయాణికుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీఎం తెలిపారు. అంతకు ముందు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన డయల్ యువర్ డీఎంలో భాగంగా 9 మంది ప్రయాణికులు తమ సమస్యలను తెలిపారు. అందులో ఐదు సమస్యలను ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా మిగతా నాలుగు సమస్యలను రూట్ సర్వే చేసి, ఆర్ఎం అనుమతితో బస్సు సౌకర్యం కల్పిస్తామని డీఎం పేర్కొన్నారు.

ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

జగిత్యాల, జనవరి 17 : ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాలలో 5, 20, 21, 37వ వార్డుల్లో 80 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డుల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చెరువులు కబ్జా కాకుండా చూసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలదేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్లు హరీశ్, అల్లే గంగాసాగర్, అనుమల్ల కృష్ణ హరి, ఏఈ అనిల్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బెదిరించి దోపిడీ చేసిన వ్యక్తి అరెస్టు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 17 : ఇంటికి వెళ్తున్న వ్యక్తిని ఆపి చంపుతామని బెదిరించి డబ్బులు, సెల్‌ఫోన్ దోచుకెళ్లిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. జగిత్యాల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్ట్ చూపిన డీఎస్పీ వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు చెందిన దుర్గం సాయి బాబా జగిత్యాల పట్టణంలోని గోవింద్‌పల్లెలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. పని ముగించుకొని ఈ నెల 16న రాత్రి ఇంటికి వెల్తుండగా, బైపాస్‌లో జగిత్యాల పట్టణం పురాణిపేటకు చెందిన పోచంపెల్లి శంకర్, బాలెపెల్లికి చెందిన సిరికొండ నరేశ్ సాయి బాబాను ఆపి డబ్బులు, సెల్‌ఫోన్ ఇవ్వాలని, లేకుంటే చంపుతాని బెదిరించి నగదు, రెండు సెల్ ఫోన్లు గుంజుకుని ద్విచక్రవాహనంపై పారిపోయారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆదారంగా దర్యాప్తు చేశామన్నారు. శుక్రవారం మంచినీళ్ల బావి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, నిందితులను పట్టుకుని విచారించగా, దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నారని, వారి వద్ద నుంచి రూ. 2800 నగదు, రెండు సెల్‌ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తెరలించామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్, ఎస్సైలు మన్మదరావు, గీత, కానిస్టేబుల్స్ జీవన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్..

జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీ చేసిన దొంగను అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ తెలిపారు. పట్టణంలో చిన్నకెనాల్ బైపాస్ రోడ్డు చౌరస్తా వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, నంబర్ ప్లేట్ లే కుండా బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఆపి వాహన పత్రాలు చూపించమనగా, పొంతన లేని స మాధానాలు చెప్పడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. సదరు వ్యక్తి కో రుట్ల మండలం గంగంపేటకు చెందిన ఎండీ ఆమెర్‌గా గుర్తించి, విచారించారు. బైక్ దొంగతనం చేసినట్లు, నిందితుడిని మరింత విచారించగా, దీంతో పాటు పట్టణంలోని ట్రెండ్స్ షాపింగ్ మాల్ వద్ద రెండు బైకులు చోరీ చేసినట్లు తేలిందని, నిందితుడి వద్ద నుంచి మూడు బైక్‌లు రికవరీ చేసి, ఆయనను అరెస్ట్ చేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

నాగోబా జాతరకు గోదావరి నీటిని తీసుకెళ్లిన మెస్రం వంశీయులు

సారంగాపూర్, జనవరి 17 : అదిలాబాద్ జిల్లా ఇంద్రవెళ్లి మండలంలోని కెస్లాపూర్‌లో నిర్వహించే నాగోబా జాతరకు అక్కడి మేస్రం వంశీయులు సుమా రు నూటయాభై నుంచి రెండు వందల మంది వరకు కాలినడకన బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్–కలమడుగు గోదావరికి చేరుకుని అత్తమడుగు నుంచి జలాలను శుక్రవారం తీసుకెళ్లారు. ఏటా మెస్రం వంశీయులు కాలినడ కన ఇక్కడకు చేరుకుని పవిత్ర గోదావరి జలాలను తీసుకెళ్లి ఆలయాన్ని శుద్ధిచేసి, జాతరను ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని మేస్రం వంశీయులు పేర్కొన్నారు.

నంచర్ల రామాలయం భూమి కబ్జాపై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు

పెగడపల్లి, జనవరి 17 : మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం భూమి కబ్జాపై శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఆలయం ఎదుట గల ఎస్సారెస్పీకి చెందిన 6 గుంటల భూమిని 2023లో ప్రభుత్వం సీతారామచంద్రస్వామి ఆలయానికి కేటాయించిందని, ఈ భూమి పక్కనే పంచాయతీ అనుమతి లేకుండా చెవుల మల్లయ్య ఇంటిని నిర్మించుకొని, దారి కోసం ఆలయ భూమికి చెందిన ప్రహరీని అక్రమంగా కూల్చి ఆలయ భూమిని కబ్జా చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం, జనవరి 17 : మండలంలోని వర్షకొండ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల కోసం సబ్‌స్టేషన్ పరిధిలోని కోమటికోండాపూర్, వర్షకొండ గ్రామాల్లోని వ్యవసాయ మోటర్లకు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రశాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోరుట్ల రూరల్, జనవరి 17 : మండలంలోని పైడిమడుగు 33/11 కెవీ లైన్ మరమ్మతుల కోసం పైడిమడుగు, మాదాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని మాదాపూర్, సర్పరాజ్‌పల్లె, కల్లూరు, పైడిమడుగు, జోగినపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో రూరల్ ఏఈ భూక్యా శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కథలాపూర్, జనవరి 17 : మండలంలోని చింతకుంట గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు చేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ దివాకర్ రావు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని చింతకుంట, రాజారాం తండా గ్రామాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

అర్హుల ఎంపికకు గ్రామ సభలు

కొడిమ్యాల, జనవరి 17 : మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ అత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబందించి లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీల్లో అన్ని గ్రామాల్లో గ్రా మ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామ సభలకు ఎంపీడీవో స్వ రూప, తహసీల్దార్ రమేశ్, నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్,పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్, పశు వైద్యాధికారి కమలాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్ హాజరవుతున్నట్లు చెప్పారు.

నవోదయ ఎంట్రెన్స్‌కు ఏర్పాట్లు పూర్తి

వెల్గటూర్, జనవరి 17 : నేడు నిర్వహించనున్న నవోదయ ఎంట్రెన్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్గటూర్ సెంటర్ సీఎస్ నందయ్య తెలిపారు. సెంటర్‌లో 237 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. 10 మంది ఇన్విజిలేటర్లు, ఒకరు అబ్జర్వర్, ఇద్దరు సిబ్బంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకు సెంటర్‌కు చేరుకోవాన్నారు.

చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్, జనవరి 17: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో టీటీడీ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భజన మందిరం నిర్మాణ పనులను కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం నిర్మాణ పనుల వద్ద యాదవ సంఘం సభ్యులు ఆందోళన చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. యాదవ మహాసభ మండ లాధ్యక్షుడు సంగ గంగ రాజం, కుల సంఘం నాయకులు వీ రాజ గంగారాం పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచ్ కప్ క్రికెట్ పోటీలు

కొడిమ్యాల : ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు బహుమతి అందజేస్తున్న నరేందర్‌రెడ్డి

కొడిమ్యాల, జనవరి 17 : మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో వారం రోజులుగా కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత–నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి సర్పంచ్ కప్ క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో వివిధ గ్రామాల నుంచి 22 జట్లు పాల్గొన్నాయి. రన్నర్‌గా కొడిమ్యాల జట్టు ప్రమథమ స్థానంలో నిల్వగా రూ. 20 వేలతో పాటు బహుమతిని అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పూడూర్ జట్టుకు రూ.10 వేలు బహుమతిని అందజేశారు. యువకులు ఆటలతో పాటు చదువులో రాణించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, గుర్రం నర్సయ్య గౌడ్, చంద్రమోహన్, ఎండీ సల్మాన్, అనుమండ్ల అజయ్‌రెడ్డి, లక్ష్మణ్, అదిరెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

సంక్రాంతి ఫెస్టివల్ బాస్కెట్‌బాల్ ముగింపు

జగిత్యాల రూరల్, జనవరి 17 : ఈ నెల 12 నుంచి జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో జిల్లా బాస్కెట్‌బాల్ అసోషియోషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ లీగ్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ముగింపు కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కోచ్ విశ్వప్రసాద్, పీడీలు నిరంజన్, కృష్ణ ప్రసాద్, అజయ్, సాగర్, వేణు, సీనియర్ క్రీడాకారులు రాజ్‌కుమార్, సుమిట్, సామ్రాట్, హరీశ్ పాల్గొన్నారు.

చలో మానుకోటను విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్, జనవరి 17 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈ నెల 19న తలపెట్టే చలో మానుకోట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ జవ్వాజీ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, జిల్లా నుంచి 50 మందితో బయలు దేరి వెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలని కోరారు. నాయకు లు రాగుల రాజు, నాచుపల్లి రెడ్డి, బారతపు లింగారెడ్డి, తన్నీరు సత్యంరావు, కొండ్ర ప్రేమ్ కుమార్, ఉపేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, నరేశ్, రాకేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

జగిత్యాల, జనవరి 17 : డ్రైవర్లకు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ఆర్టీసీ డ్రైవర్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రతి ఆర్టీసీ డ్రైవర్ చాలా ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ రామారావు, జగిత్యాల డిపో మేనేజర్ జీ సునీత, ఆర్టీసీ డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మేడిపల్లి, జనవరి 17 : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేశవేని కృష్ణ సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ స్పెషల్ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా నిలిచిన పోచమ్మ వాడ జట్టుకు రూ. 5 వేలు, రన్నర్‌గా నిలిచిన ఆర్గనైజర్స్ జట్టుకు రూ. 3 వేల నగదుతో పాటు కప్‌లను మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేశవేని కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, మాజీ సర్పంచ్ లక్ష్మీరాజం, నాయకుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

పెద్దాపూర్ గురుకుల ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

మెట్‌పల్లి రూరల్, జనవరి 17 : మండలంలోని పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలతపై విధించిన సస్పెన్షన్‌ను ఉన్నతాధికారులు ఎత్తివేశారు. ఈ మేరకు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 19న పెద్దాపూర్ గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు చెందగా, ఉన్నతాధికారులకు సకాలంలో సమాచారమందించలేదన్న కారణంతో కలెక్టర్ సత్యప్రసాద్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. విద్యార్థుల అస్వస్థత ఘటనపై పూర్తి విచారణ చేసిన అనంతరం ప్రిన్సిపాల్ తప్పిదం లేదని తేలడంతో మాధవీలతపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. అలాగే పెద్దాపూర్ గురుకుల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న మహిపాల్‌రెడ్డి నుంచి మాధవీలత తక్షణమే ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కొండగట్టు దిగువన ఇరువర్గాల దాడి

కేసులు నమోదు చేసిన పోలీసులు

మల్యాల, జనవరి 17 : కొండగట్టు ఆంజనేయస్వామివారి దర్శనం చేసుకొని కొండ దిగిన భక్తులు తాము ఏర్పాటు చేసుకున్న విందు భోజనాల సమయంలో ప్రక్కప్రక్కనే కూర్చున రెండు బృందాల మధ్య గొడవ జరుగగా వాగ్వాదం జరిగి తొపులాట జరిగి ఇరువర్గాల వారు దాడి చేసుకున్నట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడకు ఈర్